రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 11, 2014

# తెలంగాణాపై యు.పి.ఎ. యొక్క అసలు ఆలోచన ఏమిటి?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గత పదేన్లుగా యు.పి.ఎ. ప్రభుత్వం తెలంగాణా విషయంలో తర్జనభర్జన పడింది. 2004 నుండి తెలంగాణా ఏర్పాటుకు హామీ ఇచ్చింది. డిసెంబరు 2009 వరకు, అంటే ప్రభుత్వం తరపున శ్రీ పి. చిదంబరం తాము తెలంగాణా ఏర్పాటకు సుముఖంగా ఉన్నామని ప్రకతిటించేవరకు దేశం వేచిఉండాల్సి వచ్చింది. ప్రభుత్వం ఆతరువాత వెనుతిరిగింది, బదులుగా ఈ మొత్తం విషయాన్ని పరిశీలించేందుకు జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించింది. ఆ కమిటీ ఏదీ నిర్ణయించలేదు.

యు.పి.ఎ. 2013లో తెలంగాణా ఏర్పాటు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయించింది. క్యాబినెట్ ఆ తరువాత దానిని ఆమోదించింది. ప్రభుత్వ నిర్ణయం వలన ఉత్పన్నమైన సుముఖ, విముఖ స్పందనలు ఇప్పటి పార్లమెంటు సమావేశం నడిచేందుకు ఆటంకం కలిగిస్తున్నాయి. తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి తాము సుముఖంగా ఉన్నామని బీజెపీ ఖచ్చితంగా చెప్పింది. దానికితోడు, సీమాంధ్ర ప్రజల న్యాయమైన కోర్కెలను కూడా తీర్చాలని మేము సవినయముగా కోరాము. ఈ రెండు కార్యాలమధ్య సయోధ్య అనేది కుదరని పని కాదు, అసంభవం కూడా కాదు. కానీ యు.పి.ఎ. ఈ దిశగా సరైన ప్రయత్నం చేయలేదు.

యు.పి.ఎ. తెలంగాణా ఏర్పాటు విషయంలో దిగ్బంధం సృష్టించిన ప్రక్రియను, ఇదివరకు ఎన్.డి.ఎ. పాలనలో ఝార్ఖండ్, ఛత్తీస్ గర్, ఉత్తరాఖండ్ అనే మూడు రాష్ట్రాలను అందరి ఒప్పందంతో ఎంత సులువుగా ఏర్పరిచిందో పోలుస్తూ ఇంతకిముందు వ్యాఖ్యానించాను. ఇప్పుడు పార్లమెంటు సమావేశం యొక్క చివరి ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. వీటిలో రెండు శుక్రవారాలు, వాటిని సభ్యుల ప్రైవేటు వ్యవహారాల కోసం కేటాయించారు. ఈ సమావేశంలో మిగిలిన ఆరు రోజుల్లోనే శాసన వ్యవహారాలు చేపట్టవచ్చు. ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్ (పునర్వ్యవస్థీకరణ) బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టనేలేదు. ఇప్పటి వరకు, ఉభయ సభల్లో ముందుగా దేనిలో ఆ బిల్లును ప్రవేశపెట్టాలి అన్న విషయం స్పష్టం కాలేదు. తెలంగాణా ఏర్పాటుకు

సంబంధించి యు.పి.ఎ. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను అవలంభిస్తున్నదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. యు.పి.ఎ. ఈ సమస్యను సుదీర్ఘంగా కొనసాగించాలని ఉన్నట్టు అనుమానం నాకు కూడా ఉన్నది. చివరకి తెలంగాణా ఏర్పాటును ఈ సమావేశంలోను, తద్వారా దాని పాలనలో జరగకుండా చూడాలన్నది దాని ఉద్దేశమా?

రాష్ట్రాల ఏర్పాటు లాంటి విషయాలు పటిష్టమైన మనోభావాలకు తావిస్తుంది. రాజకీయ పార్టీలు అటువంటి ఆశకు తావివ్వడం, ఆతరువాత వాటిని నెరవేర్చక పోవడం అన్యాయం. యు.పి.ఎ. ఆంధ్ర ప్రదేశ్ (పునర్వ్యవస్థీకరణ) బిల్లును ఆమోదంకోసం వెంటనే పార్లమెంటులోని ఉభయ సభల్లో ప్రవేశపెట్టాలి. దాని ప్రక్రియలో ఇరు ప్రాంతాల వారి అవసరాలను సమతూల్యం చేయాలి, ఆ బిల్లును రాజ్యాంగ అనుగుణంగా ఉండేట్టు చేయాలి. ఈ బిల్లుకు మద్దతును ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నాను.

✶✶✶✶✶